క్లుప్తంగా

గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి



గల్ఫ్ బాధితులతో మాట్లాడుతున్న శంకర్

రాయికల్: గల్ఫ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అంబేడ్కర్ సేవాసంఘం నాయకులు కాయితి శంకర్‌కోరారు. సోమవారం మస్కట్‌లోని లేబర్‌క్యాంప్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితులతో మాట్లాడుతూ.. ఏజెంట్ల మోసాలతో మోసపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, తెలంగాణ ప్రాంతంలో ఉపాధి కల్పించాలని, ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయాలని కోరారు.

అర్చకుడికి సన్మానం



జగిత్యాల: లోకకల్యాణార్థం పట్టణంలోని శుభమస్తు గార్డెన్స్‌లో అర్చకుడు తీగుళ్ల విషుశర్మ ఆధ్వర్యంలో శివపురాణం మహత్యం గురించి విజయవంతంగా ప్రవచనాలు గావించిన సందర్భంగా పట్టణానికిచెందిన ప్రముఖులు అర్చకులు విషుశర్మను ఘనంగా సన్మానించి పురాణ బ్రహ్మ అనే బిరుదును ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు జైశెట్టి రమణయ్య, సామాజికవేత్త రాంచంద్రం పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



విరాళం అందిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

బుగ్గారం: మండలంలోని గోవులాపూర్‌లోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చేపట్టే వివిధ రకాల పనుల నిమిత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి తనవంతుగా రూ.10వేలు విరాళం అందించారు. ఆలయం అభివృద్ధికి విరాళం అందించినట్లు తెలిపారు. పీఏసీఎస్ డైరెక్టర్ పెరుమాండ్ల ఎల్లాగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు



ఆలయ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఎస్సై

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బీర్‌పూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి చుట్టూ, లోపల ఎనిమిది సీసీ కెమెరాలను ఆలయ చైర్మన్ నేరెల్ల సుమన్‌గౌడ్ ఏర్పాటుచేయించగా, ఎస్సై అజయ్ ఆయనను సన్మానించారు. ఎస్సై సూచన మేరకు 8 కెమెరాలను ఏర్పాటుచేయగా ఎస్సై కెమెరాలను ప్రారంభించి, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

భగవద్గీత ప్రచారం



ప్రచారం చేస్తున్న సభ్యులు

ధర్మపురి: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో సోమవారం త్రైతసిద్ధాంత గ్రంథాలను, జ్ఞానధర్మ ప్రచారాన్ని చేశారు. సేవాసమితి ఆధ్వర్యంలో తెనుగువాడలో ఇంటింటా ప్రచారం చేసి గ్రంథాలనుపంపిణీచేశారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఆర్.రాజు, రాకేశ్, ఎం.రాజు, విక్రమ్ దీక్షిత్, సునిత, రవళి, స్వాతి, ఉమా, సంధ్యారాణి తదితరులున్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాలరూరల్: మండలంలోని అంతర్గాం గ్రామానికి చెందిన కుంచపు నరేశ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా సోమవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్యపరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

ఘనంగా మేడే



సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఎగురవేస్తున్న కార్మిక సంఘం నాయకులు



లంబాడిపల్లిలో జెండా ఎగురవేస్తున్న కార్మిక సంఘం నాయకులు



దుస్తులు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ రాధ

జగిత్యాలఅగ్రికల్చర్/కోరుట్ల/కోరుట్లరూరల్/జగిత్యాలరూరల్/కథలాపూర్/పెగడపల్లి/మల్యాల/ధర్మపురి/మెట్‌పల్లి/సారంగాపూర్: హమాలీ కార్మికులు మార్కెట్‌యార్డులకు మూల స్తంభాలని జగిత్యాల మార్కెట్ చైర్‌పర్సన్ నక్కల రాధ అన్నారు. జగిత్యాల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మార్కెట్‌యార్డులో పనిచేసే 123 మంది హమాలీలు, చాట, సడెం కార్మికులకు రూ.2.46 లక్షల విలువైన దుస్తులు పంపిణీ చేశారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో సోమవారం మేడే సందర్భంగా కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయాల్లో , ప్రధాన వీధుల్లో సీపీఐ,ట్రాక్టర్‌డ్రైవర్స్, కార్మికసంఘాలు,జగిత్యాల జిల్లాలోని హమాలీ వర్కర్స్ యూనియన్, ఆటో యూనియన్, లారీ అసోసియేషన్, బీడి వర్కర్స్ యూనియన్, విద్యుత్ కార్మికులు టీఎస్ యూఈ ఈయూ సీఐటీయూ, ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో, కోరుట్ల పట్టణంలోని తెలంగాణా బీడి కామ్‌గర్ ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ధర్మపురి పట్టణంలోని స్థానిక నీళ్ల ట్యాంకు వద్ద కార్మికుల అధ్యక్షుడు బడుగు లచ్చయ్య ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాలతో కార్మికులు ర్యాలీ తీశారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో కార్మిక సంఘం అధ్యక్షురాలు మధురమ్మ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, చైర్‌పర్సన్‌ల చేతులమీదుగా లైసెన్స్ పొందిన కార్మికులకు డ్రెస్‌కోడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పెట్టుబడి దారులు కార్మికుల శ్రమను దోచుకు తింటున్నారని శ్రమదోపిడీని అడ్డుకునేందుకు కార్మికులు ఉద్యమించాలన్నారు. కనీసవేతన చట్టాన్ని అమలుచేసి సమానపనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

తడిసిన ధాన్యంతో అన్నదాత ఆగమాగం

- కేంద్రాల్లో ధాన్యం కుప్పలను పరిశీలించిన అధికారులు,ప్రజాప్రతినిధులు
- చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ
- టార్పాలిన్ కవర్లు లేక రైతుల అవస్థలు



నర్సింహునిపేటలో ధాన్యం పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రాజేందర్‌రావు

జగిత్యాలరూరల్: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని సింగిల్‌విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చల్‌గల్ వ్యవసాయ మార్కెట్‌లోని తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని, రైతులు ఆందోళన చెందొద్దన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఏవో

ఇబ్రహీంపట్నం: అకాల వర్షాలతో మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ఏవో దీపిక సోమవారం పరిశీలించారు. రైతులు తడిసిన ధాన్యాన్ని అరబెట్టుకోవాలని, ధాన్యాన్ని తడవకుండా కవర్లు కప్పి కాపాడుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తప్పనిసరిగా తప్ప, తాలు లేకుండా జాలిపట్టిన తర్వాతే కొనుగోళ్లు చేపడతామని రైతులకు తెలిపారు. ఇందుకు రైతులు కూడా సహకరించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో కవర్లను దొంగలు ఎత్తుకెళ్తున్నారని కాపాలదారులను పెట్టాలని రైతులు ఏవోను కోరారు.

కేంద్రాలను సందర్శించిన జెడ్పీటీసీ

పెగడపల్లి: ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని జెడ్పీటీసీ రాజేందర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని నామాపూర్, మ్యాక వెంకయ్యపల్లి, రాజరాంపల్లి, నర్సింహునిపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను జెడ్పీటీసీ రాజేందర్‌రావు, ఏఎంసీ చైర్మన్ నిర్మల సోమవారం సందర్శించి కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. కేంద్రాల్లో ధాన్యాన్ని చివరిగింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు.

ధాన్యం సేకరణలో ప్రభుత్వ నిర్లక్ష్యం

సారంగాపూర్: ధాన్యం సేకరణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులకు కష్టాలు ఎదురవుతున్నాయని బీజేపీ రాష్ట్ర నాయకుడు ముదుగంటి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. నెలరోజులు గడుస్తున్నా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచలేదన్నారు. ప్రతీరోజు కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్రాలపై జిల్లాస్థాయి అధికారుల మానిటరింగ్ కొరవడిందన్నారు. వెంటనే ధాన్యం సేకరణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నష్టపోయిన రైతులకు మంత్రుల భరోసా

వెల్గటూర్: మండలవ్యాప్తంగా కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. కొన్నిచోట్ల ధాన్యం నీట మునగడంతో పాటు, వరదకు కొట్టుకుపోయింది. ఈ సందర్భంగా వెల్గటూర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గోళి రత్నాకర్ ఆధ్వర్యంలో మండలనాయకులు కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే, మంత్రి కొప్పుల ఈశ్వర్, మంత్రి గంగుల కమలాకర్‌ను రైతులతో మాట్లాడించగా స్పందించిన మంత్రులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి జూపాక కుమార్, శాఖాపూర్ సర్పంచ్ బాలసాని రవి, నాయకులు పెద్దూరి భరత్, రంగు తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఏవో దీపిక



తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న రత్నాకర్, వెంకటేశ్



చల్‌గల్‌లో తడిసిన ధాన్యం పరిశీలన

అకాల వర్షానికి అన్నదాతల అవస్థలు



కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం వద్ద నీటిని తొలగిస్తున్న రైతు



బుగ్గారం మండలంలో తడిసిన ధాన్యం



తడిసి ముద్దయిన ధాన్యం

బుగ్గారం: ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని పలుగ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. వరికోతలు ప్రారంభం కాని పంట పొలాల్లో పైరు నేల కొరిగింది. వర్షం ధాటికి తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించేందుకు ఎంపీపీ బాదినేని రాజమణి పలు కేంద్రాలను సందర్శించారు. రైతులతో మాట్లాడి పంటనష్టం వివరాలు తెలుసుకున్నారు. మంత్రి ఈశ్వర్ సహకారంతో ఉన్నతాధికారులతో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు.

కంతడి పెట్టించిన వాన

మేడిపెల్లి: అకాల వర్షాలు రైతులను కంటతడి పెట్టిస్తున్నాయి. ఆదివారం అర్ధరాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి పలుచోట్ల వరిపంట దెబ్బతినడంతో పాటు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో తడిసిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి, దెబ్బతిన్న పంటకు నష్టపరిహారం అందించాలని రైతులు డిమాండ్ వేడుకుంటున్నారు.

సిమెంట్ బెంచీలు వితరణ

కథలాపూర్: కథలాపూర్ మండలం పెగ్గెర్ల గ్రామానికి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ మార్గం శ్రీనివాస్ ఆరు సిమెంట్ బెంచీలు సోమవారం గ్రామంలో ఏర్పాటు చేశారు. తన తండ్రి మార్గం పెద్దసాయన్న జ్ఞాపకార్థం గ్రామంలో ఆరు సిమెంట్ బెంచీలు కూడళ్ల వద్ద ఏర్పాటు చేయించామన్నారు. సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేసిన మార్గం శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందించారు.

మండల సభ వాయిదా

జగిత్యాలరూరల్: మండలసర్వసభ్య సమావేశం మంగళవారం జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు. తిరిగి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 6న ఎంపీపీ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు, సభ్యులు గమనించాలని కోరారు.

ప్రతిభా పురస్కారాలు

జగిత్యాల: జగిత్యాలలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో కళాశాల వేడుకల సందర్భంగా ప్రతిభా పురస్కారాలు అందించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారంఉదయం 10.30 గంటల నుంచి ప్రారంభమవుతుందన్నారు.

‘ఆర్‌ఐపై చర్యలు తీసుకోవాలి’

కోరుట్ల: పట్టణ శివారులోని జంబిగద్దె ప్రాంతంలో సీపీఐ జెండా గద్దెను కూల్చివేసిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పార్టీ రాష్ట్రకమిటీ సభ్యుడు బాలకృష్ణ సోమవారం డిమాండ్ చేశారు. అంతకుముందు జెండా గద్దె కూల్చివేతపై సీపీఎం జిల్లా కన్వీనర్ తిరుపతినాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం అదేస్థలంలో జెండా గద్దెను నిర్మించి సీపీఐ జెండా ఆవిష్కరించారు. పూలే అంబేడ్కర్ నగర్ కన్వీనర్ గుమ్మడి రమేశ్, రజియా సుల్తానా, రహేనా బేగం, జిల్లా మమత, చిలుక ఉమ, తోట జ్యోతి, పాల్గొన్నారు.

క్రమబద్ధీకరించేంత వరకు నిరవధిక సమ్మె



కళ్లకు గంతలతో నిరసన తెలుపుతున్న సిబ్బంది



శిబిరంలో భోజనం చేస్తున్న కార్యదర్శులు

- కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన
- నాలుగో రోజుకు చేరిన సమ్మె

జగిత్యాలరూరల్/కథలాపూర్/రాయికల్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/మేడిపెల్లి/ధర్మపురి: జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గాల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేసే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని డిమాండ్ చేశారు. రాయికల్‌లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు కారోబార్‌లు, పారిశుద్ధ్య కార్మికులు మద్దతు తెలిపి కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన చేపట్టారు. కథలాపూర్‌లో సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. సర్పంచుల ఫోరం తరఫున రూ. 10వేలు ఆర్థికసాయం అందించారు. జగిత్యాల రూరల్ మండలం పంచాయతీ పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మెకు గ్రామపంచాయతీ సిబ్బంది సంఘీభావం తెలిపారు. జూనియర్, కాంట్రాక్టు పంచాయతీ కార్యదర్శులు సమస్యలు పరిష్కరించి, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడు కొమురయ్య పేర్కొన్నారు. పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తహసీల్దార్ మహేశ్వర్‌కు కార్యదర్శులు వినతిపత్రం సమర్పించారు.

నంబరుప్లేట్ లేని వాహనాలు రిపేర్ చేయొద్దు



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై రాము

జగిత్యాలక్రైం: జిల్లాకేంద్రంలో రిపేర్‌కు వచ్చే నంబర్‌ప్లేట్‌లేని వాహనాలకు, అధిక ధ్వనిచేసే సైలెన్సర్లు గల వాహనాలను మెకానిక్‌లు రిపేర్‌చేయొద్దని జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై రాము అన్నారు. సోమవారం మెకానిక్ ఓనర్స్, వర్కర్స్‌తో మెకానిక్ కమిటీ హాల్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. నంబరు ప్లేట్‌లేని వాహనాలను, సౌండ్ పొల్యూషన్ చేసే వాహనాలను ఎట్టిపరిస్థితుల్లో రిపేర్ చేయొద్దని అలాంటి వాహనాలు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తమ వాహనానికి నంబరు ప్లేట్‌సరిగ్గా ఉండేలా చూసుకోవాలని, నంబరుప్లేట్లు ట్యాంపరింగ్ లేకుండా, సౌండ్ పొల్యూషన్ లేకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

సభ్యుల ఐక్యతతో సంఘాల అభ్యున్నతి సాధ్యం



ఆర్థికసాయం చేస్తున్న సభ్యులు

మెట్‌పల్లి: సభ్యుల ఐక్యతతోనే సంఘాల అభ్యున్నతి సాధిస్తాయని పలువురు పేర్కొన్నారు. పట్టణంలోని వెల్డింగ్, ఇంజినీరింగ్ ఓనర్స్ అసోసియేషన్‌కు చెందిన సభ్యుడు ఉస్మాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.75వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సభ్యులకు అన్నివిధాలుగా అండగా ఉండేందుకు సంఘం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కొండ మురళీ, జలీల్, శ్రీనివాస్, వెంకటస్వామి, సలీం, రవి, గంగాధర్, ముజాహిద్ తదితరులున్నారు.

పరిహారం ఇప్పించండి

- సచివాలయంలో మంత్రిని కలిసిన చెగ్యాం గ్రామస్తులు
- న్యాయం చేస్తానని మంత్రి హామీ



సమస్యను మంత్రికి విన్నవిస్తున్న చెగ్యాం గ్రామస్తులు

వెల్గటూర్: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా భూములు, ఇళ్లు కోల్పోయినా పరిహారం అందని కొంతమంది చెగ్యాం గ్రామస్తులు సోమవారం సచివాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి 2009లో 135 ఇళ్లకు పరిహారం చెల్లిస్తున్నట్లు ప్రకటించినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో తమకు పరిహారం అందలేదని తమ సమస్యను విన్నవించగా గతంలో దళారులను నమ్ముకోవడంతో అన్యాయం జరిగిందని, త్వరలోనే న్యాయం చేస్తానని మంత్రి కొప్పుల ఈశ్వర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పులకు చెగ్యాం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి



పనులను పరిశీలిస్తున్న చైర్మన్

జగిత్యాల: అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. సోమవారం జగిత్యాలలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి మాట్లాడారు. పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులు సైతం ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కార్మికులను ఘనంగా సన్మానించారు. పట్టణ పరిశుభ్రతకు నిత్యం శ్రమిస్తున్న కార్మికులను చిన్నచూపు చూడొద్దన్నారు. ఆయనవెంట కౌన్సిలర్లు రాంమోహన్, రాజేశ్, ఆనందరావు కమిషనర్ నరేశ్, కౌన్సిలర్లు తోట మల్లికార్జున్, జగదీశ్, రాజేశ్,రాంకుమార్, సత్యం ఉన్నారు.



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

చౌడేశ్వరీమాతాకు బోనాలు

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామంలో చౌడేశ్వరిమాత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా సోమవారం యాదవ సంఘం మహిళలు గ్రామంలోని ప్రధానవీధుల గుండా బోనాలతో శోభాయాత్రగా అమ్మవారి ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ రాజలింగం, సంఘం నాయకులు మొసలి లింగం, లక్ష్మణ్, ఎల్లయ్య, బీమం, రాజం, రెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల : రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899